ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 23 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 10 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




సింధూ జలాల ఒప్పందం మధ్య

## తల దూర్చం

ప్రధాని మోడీతో
ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడి సమావేశం

న్యూఢిల్లీ, మే 9 (ప్రభాత ఉదయం):

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. దాయాదిని అన్ని వైపుల నుంచి దిగ్బంధిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. సింధుజలాల ఒప్పందం అమలును నిలిపివేసింది. దీనిపై తాజాగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా స్పందించారు. ఈ ..మిగతా 2లో



త్రివిధ దళాలతో

## ప్రధాని భేటీ

తాజా పరిణామాల
ఉన్నతస్థాయి సమావేశం

న్యూఢిల్లీ, మే 9 (ప్రభాత ఉదయం):

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం,భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హెూంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురు తున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి ..మిగతా 2లో

జనావాసాలే లక్ష్యంగా 26 ప్రాంతాల్లో

# పాక్ డ్రోన్ల దాడి

## దీటుగా తిప్పికొట్టిన భారత సైన్యం

- ఆర్మీ హెడ్ క్వార్టర్స్.. విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు
- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- దాడులను సమర్థంగా తిప్పికొట్టాం
- పాక్‌కు కోలుకోలేని తీవ్ర నష్టం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి






న్యూఢిల్లీ, మే 9 (ప్రభాత ఉదయం):

భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిరదని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడిరచింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడిరచింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడిరచారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడిరది. లేష్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడిరచారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, ..మిగతా 2లో



పౌరుల రక్షణ కోసం

## ఎమర్జెన్సీ పవర్స్

అన్ని రాష్ట్రాలు, యూటీలకు కేంద్ర
హెూంశాఖ కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ, మే 9 (ప్రభాత ఉదయం):

భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో దాయాది నుంచి ముప్పు దృష్ట్యా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్ర హెూం శాఖ అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో 1968 సివిల్ డిఫెన్స్ చట్టం ప్రకారం పౌర రక్షణ చర్యలను పెంచాలని కోరింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలు, యూటీలకు కేంద్రం ..మిగతా 2లో

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

- నేడు గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

హైదరాబాద్, మే 9 (ప్రభాత ఉదయం):

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ..మిగతా 2లో





పాకిస్తాన్‌కు మద్దతు..
తుర్కియే, అజర్ బైజాన్‌లకు

## టూర్లు రద్దు

ట్రావెల్ ఏజెంట్స్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, మే 9 (ప్రభాత ఉదయం):

భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశం దుందుడుకు చర్యలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. ఈ పరిణామాల నడుమ అంతర్జాతీయ ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పాక్‌కు మద్దతుగా నిలుస్తున్న తుర్కియే, అజర్‌బైజాన్ వంటి దేశాలకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ..మిగతా 2లో

యుద్ధభూమిలో కన్నుమూసిన

## తెలుగు వీరుడు

నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం, డిప్యూటి సిఎంలు
కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన

న్యూఢిల్లీ, మే 9 (ప్రభాత ఉదయం):

భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ..మిగతా 2లో





## శంషాబాద్ విమానాశ్రయానికి బెదిరింపు

తనిఖీలు చేసి..భద్రత కట్టుదిట్టం

2



## త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

మొదటి పేజీ తరువాయి...

పోషిస్తోన్న పాక్ ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడిరచింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉండాలని సూచనలు చేసింది.

### జనావాసాలే లక్ష్యంగా 26 ప్రాంతాల్లో

# పాక్ డ్రోన్ల దాడి

మొదటి పేజీ తరువాయి...

పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడిరచారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యోమికా సింగ్ తెలిపారు.ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమనాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల






ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డ్కెరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డ్కెరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ- జరిగింది. చొరబాటు- ఘటనలు చోటు-చేసుకుంటు-న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు-పెట్టినట్లు- ఆ వర్గాలు వెల్లడిరచాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

## పాకిస్తాన్‌కు మద్దతు.. తుర్కియే, అజర్ బైజాన్‌లకు టూర్లు రద్దు

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించాయి. ఈ దేశాలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, అక్కడి సున్నితమైన ప్రాంతాల పర్యటన ప్రణాళికల విషయంలో అప్రమత్తతంగా వ్యవహరించాలని తెలిపాయి. తుర్కియే, అజర్‌బైజాన్, ఉజ్బెకిస్థాన్‌లకు నూతన బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపేయాలని నిర్ణయించినట్లు పర్యాటక సేవల బ్రాండ్ 'కాక్స్ అండ్ కింగ్స్' వెల్లడిరచింది. ఈ దేశాలకు అనవసరమైన ప్రయాణాలు మానుకోవాలని భారత ప్రయాణికులకు కాక్స్ అండ్ కింగ్స్ డ్కెరెక్టర్ కరణ్ అగర్వాల్ సూచన చేశారు. పహల్గాం దాడి, తదనంతరం పరిణామాల నేపథ్యంలో ప్రయాణికులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఈజ్‌మైట్రిప్ తెలిపింది. అత్యవసరమైతేనే తుర్కియే, అజర్‌బైజాన్‌లను సందర్శించాలని సూచించింది. ట్రిప్ ప్లానింగ్‌కు ముందు ట్రావెల్ అడ్వైజరీలను పరిగణనలోకి తీసుకోవాలని ఈజ్ మైట్రిప్ వ్యవస్థాపకుడు నిశాంత్ ట్వీట్ చేశారు. తుర్కియే, అజర్‌బైజాన్‌లకు అన్ని ప్రయాణ ప్యాకేజీలను నిలిపివేసినట్లు ట్రావోమింట్ తెలిపింది. ఈ దేశాలకు ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లపై క్యాన్సలేషన్ ఫీజు వసూలు చేయబోమని వెల్లడిరచింది. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ ఫ్లైట్ బుకింగ్‌లు అందుబాటులో ఉంటాయని చెప్పింది. మరోవైపు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో హోటల్ బుకింగ్‌లు రద్దవుతున్నట్లు సంబంధిత ప్రతినిధులు తెలిపారు.

## శంషాబాద్ విమానాశ్రయానికి బెదిరింపు



హైదరాబాద్, మే 9 (ప్రభాత ఉదయం): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్- పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు- డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు- చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీనగర్, అమృత్‌సర్, జోధ్‌పుర్, చండీగఢ్, రాజ్‌కోట్ వెళ్లే విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు.

## పౌరుల రక్షణ కోసం ఎమర్జెన్సీ పవర్స్

మొదటి పేజీ తరువాయి...

లేఖలు రాసింది.యుద్ధ సమయంలో 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 ఉపయోగించాలని రాష్ట్రాలు, యూటీలకు సూచించింది. ఈ సెక్షన్ ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలను కొనేందుకు అధికారం కల్పించింది. "రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పౌర రక్షణ చర్యలను పెంచాలి. శత్రువుల దాడుల సమయంలో ప్రజలు, వారి ఆస్తుల రక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టడానికి, కీలకమైన సేవల పనితీరును నిర్ధరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉంది. రాష్ట్రాలు, యూటీలు సెక్షన్ 11ని అమలు చేయాలి." అని కేంద్ర హోంశాఖ లేఖలో పేర్కొంది.

**సివిల్ డిఫెన్స్ చట్టంలో ఏముందంటే..**

జమ్ము, జైసల్మేర్ ప్రాంతాలలో గురువారం రాత్రి పాకిస్థాన్ దళాలు దాడుల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ అప్రమత్తమైంది. ఈ క్రమంలో రాష్ట్రాలు, యూటీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం స్థానిక అధికారులు నిధులను అత్యవసర సమయంలో ఉపయోగించుకునే అధికారం ఉంటుంది. ఈ అధికారాల వల్ల ప్రజలు, ఆస్తులను రక్షించడానికి అవసరమైన ఏవైనా అత్యవసర చర్యలు తీసుకోవచ్చు. శత్రువుల నుంచి ముప్పు, దాడుల సయమంలో ఈ ఆదేశంతో అధికారులు వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి, అత్యవసర కొనుగోళ్లు చేయడానికి వీలు పడుతుంది. కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సిందూర్ ను చేపట్టింది. ఈ క్రమంలో పాక్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు చనిపోయారు. ఈ క్రమంలో భారత్ లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడింది. వాటిని ఇండియన్ ఆర్మీ కూల్చివేసింది.

## సింధూ జలాల ఒప్పందం మధ్య తల దూర్చలేం

మొదటి పేజీ తరువాయి...



ఒప్పందం విషయంలో ప్రపంచబ్యాంక్ జోక్యం చేసుకొని సమస్యను ఎలా పరిష్కరిస్తుందనే దానిపై ఊహాగానాలు అర్థం లేనివని అన్నారు. ఈ బ్యాంక్ పాత్ర ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని బంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం బంగా భారత్‌లో పర్యటిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ రోజు ఉత్తర్‌ప్రదేశ్‌తో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు. అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు- వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులుగా ఉంది. సింధు నదితోపాటు- దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పంద నియమ నిబంధనలపై పునఃసమీక్ష జరపాల్సి ఉందని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. 1960లో ఒప్పందం కుదిరిన నాటికి, ఇప్పటికీ రెండు దేశాల జనాభాలో, తాగు, సాగు నీటి అవసరాలలో చాలా మార్పులు వచ్చాయనీ, పర్యావరణ, భౌగోళిక, రాజకీయపరంగా కూడా మార్పులు చోటు-చేసుకున్నాయని గుర్తుచేసింది. వాటిని పరిగణనలోకి తీసుకొని ఒప్పందాన్ని సమీక్షించాల్సి ఉందని భారత్ స్పష్టంచేసింది. అయితే, దీనిపై పాక్ మాత్రం వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా పహల్గాం దాడితో ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

మొదటి పేజీ తరువాయి...

ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ - 2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి.

# మార్కెట్ ఆధారిత ఉద్యాన ఉత్పత్తుల తయారీ పై దృష్టి సారించాలి



స్టార్టప్‌లకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్తలు




శిక్షణలో పాల్గొన్న మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు

బుద్వేల్, మే 9(ప్రభాత ఉదయం) : ఉద్యాన విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు తాము చదువుకుం టున్న సాంప్రదాయ విద్యావిధానికి భిన్నంగా ప్రపంచ మార్కెట్ లో లభిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునే విధానంలో చదువుకోవాలని రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనెజ్మెంట్ (నార్మ్) జాయింట్ డైరెక్టర్, ఎ ఐడియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపాల్ లాల్ అన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, మోజెర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులకు రాజేంద్రనగర్ లోని నార్మ్ ఎ ఐడియా సెంటర్ లో మూడు రోజుల పాటు వ్యాపార మెళకువల అభివృద్ధి అనే అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యాన పంటల నుంచి వచ్చే ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి మార్కెట్ లో ఎలా ప్రయించి లాభాలు తీసుకురావచ్చు. స్టార్టప్ ల ద్వారా కలిగే లాభాల గురించి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శిక్షణ ముగింపు సందర్భంగా నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ, నార్మ్ ఎ ఐడియా ద్వారా స్ఫూర్తిదాయక ఆలోచనలను పెంచుతున్నామన్నారు. ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై ఉద్యాన విద్యార్థులను చైతన్యం చేయడం జరిగిందన్నారు. ఉద్యాన రంగంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయి.. దేశంలో విదేశాలలో ఏ విదంగా ముందుకు పోవచ్చు అనే అంశాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ, ఉద్యాన రంగంలో ఉన్నటువంటి విద్యార్థులకు స్టార్టప్ రంగంలో పెరుగుతున్న అనేక అవకాశాలను ఉదాహారణలతో వివరించారు. మూలిక టీ లు, ముఖ్యమైన నూనె లు, పర్యావరణ అనుకూల ఎరువులు, పండ్ల ద్వారా వివిధ ఆహార ఉత్పత్తులు ఆచరణీయ వ్యాపార మార్గాలుగా ఎంచుకోవచ్చన్నారు. మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగెం సైదయ్య మాట్లాడుతూ, వ్యవసాయం యొక్క భవిష్యత్తు శాస్త్రీయ జ్ఞానాన్ని సృజనాత్మకతతో మిళితం చేసి వ్యాపార ఆధారిత విధానాలలో చేపడితే మంచి ఫలితాలు సాదిం చవచ్చన్నారు. నార్మ్ ఎ ఐడియా సీఈఓ డాక్టర్ ఎస్ సెంథిల్ వినాయగమ్ మాట్లాడుతూ, విద్యార్థులలో వ్యవస్థాపక ఆలోచనలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురు చూసే వారిగా కాకుండ ఉద్యోగాలను కల్పించే వారిగా ఎదగాలన్నారు.అందుకు తగ్గ నైపుణ్యాన్ని నార్మ్ ఎ ఐడియా కల్పిస్తుందన్నారు.



శ్రీహరి బాబు దంపతులను సన్మానిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు

## వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో శ్రీ సరస్వతీ మాతా విగ్రహం ఏర్పాటు

బుద్వేల్ , మే 9(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో శుక్రవారం శ్రీ సరస్వతీ మాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ప్రధాన ద్వారం వద్ద విశ్రాంత ప్రొఫెసర్ రాచా బత్తుల శ్రీహరి బాబు దంపతుల సహకారంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ఆవిష్కరిం చారు. సరస్వతీ మాతా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన శ్రీహరి బాబు దంపుతులను వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ తో పాటు నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ గ్రంద పాలకుడు డాక్టర్ వివేక్ వర్ధన్, సహాయ గ్రంద పాలకుడు డాక్టర్ ఎన్ పి రవికుమార్ తో పాటు వర్శిటీ ఉన్నతాధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ మేనేజ్మెంట్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమ్మె కు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు

## ఈ నెల 20న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

బుద్వేల్ , మే 96ప్రభాత ఉదయం) : ఈ నెల 20న కార్మికుల హక్కుల సాధన కోసం అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న దేశ వ్యాప్త సమ్మెకు సంబందించిన వాల్ పోస్టర్ ను శుక్రవారం కాటేదాన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎం.చంద్రమోహన్, జె.రుద్రకుమార్, ఎన్ దనుంజయ, జీఎం కురుమయ్య, ఎన్. జంగయ్య , శంకర్ యాదవ్. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 20న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెలో ప్రతి కార్మికుడు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, మే 9 (ప్రభాత ఉదయం) మైలార్ దేవుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని అయేషా కాలనీ, అలీ నగర్, అహమ్మద్ నగర్, కింగ్స్ అవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ, పల్లె చెరువు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు క్రిస్టల్ టౌన్, రెహమత్ కాలనీ, మైలార్దేపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు మైలార్దేవ్పల్లి విలేజ్, ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, సాయిబాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం పది గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



బుద్వేల్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టులు

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

### సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో సోదాలు సరి కాదు

రాజేంద్రనగర్, మే 9(ప్రభాత ఉదయం): పత్రికా స్వేచ్ఛను హరిస్తూ , సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఎలాంటి వారెంటు లేకుండా సోదాలు చేయటాన్ని జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ టియూడబ్ల్యూజే ఐజె యు అధ్యక్షుడు మేకల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని బుద్వేల్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఏపీ పోలీసులు చేసిన దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛను కాల రాసేందుకు ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రెస్ క్లబ్ నాయకులు తప్పు పట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పున రావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ చర్యపై న్యాయ వ్యవస్థ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పందించాలని కోరారు. తనిఖీల పేరుతో వ్యక్తిగతమైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్యగా ప్రెస్ క్లబ్ నేతలు అభివర్ణించారు. నిజాలను నిర్భయంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లే స్వేచ్ఛ పత్రికలకు ఉందని గుర్తించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మండల స్థాయి నుంచి పై స్థాయి వారెవరికి ఎదురు కావద్దని ఆకాంక్షించారు. తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దురుద్దేశంతో అక్రమ పోలీసు కేసులు నమోదు చేయించడం, వారి వ్యక్తిగత వ్యాపారాలు ఇళ్లపై దాడులు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. అనుమతి లేకుండా సామాన్య పౌరుల ఇంట్లోకి సైతం చర్చకు వెళ్లే అర్హత ఎవరికీ లేదనే విషయం గమనించాలన్నారు. కార్యక్రమంలో అప్పారెడ్డిగూడెం భీమయ్య ప్రేమ్ రాజ్, వర్కల చందు సుజీవన్ రెడ్డి, నరసింహ, శివ చరణ్ , సందీప్ , వినయ్ కుమార్ , శ్రీకాంత్, గణేష్ , కృష్ణ , బుడిగెల బాబురావు, రాజేందర్ రెడ్డి , దొంతిరెడ్డి పాపిరెడ్డి సత్యం గౌడ్, విజయ్ కుమార్, గద్దె యాదగిరి , శేఖర్ గౌడ్, నరసింహ , సందీప్ రానా తదితరులు పాల్గొన్నారు.



టీ బీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

## టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

బుద్వేల్, మే 9(ప్రభాత ఉదయం): శివరాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం టీబీ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ హ్యూమరా సుల్తానా ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరిగాయి. భారత దేశాన్ని టీబీ (క్షయరోగం) రహిత దేశంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సీవై టీబీ పేరుతో ఆధునిక పరీక్షా విధానాన్ని చేపడుతున్నామని, ఈ పరీక్ష ఫలితాలు 48 గంటలలో అందుబాటులోకి వస్తుం దన్నారు. మనిషిలో టీబీ బ్యాక్టీరియా ఉదో లేదో ముందుగానే గుర్తించడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తాయన్నారు. డయాబెటిస్ తో బాధపడుతున్న వారు, బీడీ, సిగరేట్, మద్యపానం అలవాట్లు ఉన్న వారికి టీబీ కూడా వచ్చే అవకాశాలు ఉంటాయని, అందుకే ప్రతి ఒక్కరికి పరీక్షలు చేస్తున్నామన్నారు. టీబీ ఉన్న వారిని గుర్తించి ప్రివెంటివ్ థెరఫీ ద్వారా నయం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది నరేశ్ కుమార్, రహీం, గౌరీ, అనూష, ప్రేమ, శిల్ప. జ్యోతి, సలోమి, చెన్నమ్మ. సరిత, అంబిక తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నాగలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్

కూకట్‌పల్లి, మే9 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల దత్తాత్రేయ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ దత్తాత్రేయ కాలనీలో కొలువైన నాగలింగేశ్వర స్వామి ఏడవ వార్షికోత్సవ సందర్భంగా గణపతి హెూమం నవగ్రహాల పూజ ధ్వజస్తంభ పూజ నాగలింగేశ్వర స్వామి 54 కలశపూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి శుభప్రదాయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై స్వామివారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించడం తో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

## మైలార్దేవ్ పల్లి, గగన్ పహాడ్, శివరాంపల్లి, హిమాయత్ సాగర్, నార్సింగి, మణికొండ లో విద్యుత్ సరఫరా లో అంతరాయం

రాజేంద్రనగర్, మే 9 (ప్రభాత ఉదయం) మైలార్ దేవుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని అయేషా కాలనీ, అలీ నగర్, అహమ్మద్ నగర్, కింగ్స్ అవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ, పల్లె చెరువు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు క్రిస్టల్ టౌన్, రెహమత్ కాలనీ, మైలార్దేపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు మైలార్దేవ్పల్లి విలేజ్, ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, సాయిబాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం పది గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

### నార్సింగి లో...

నార్సింగి విద్యుత్ సెక్షన్లో వివిధ మరల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. శ్రీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు గండిపేట, శ్రీనగర్, గ్రే హెూమ్స్, బృందావన్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు బృందావన్ కాలనీ, వీరభద్ర ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు వీరభద్ర టెంపుల్, గ్రే హెూమ్స్, ఈ ఐ పిఎల్, మార్కెట్ యార్డ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల సాయిబాబా టెంపుల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగున్నర నుండి ఐదు గంటల వరకు గిరి గడ్డ, నార్సింగి గ్రామం, ముప్ప విల్లాస్, ముప్ప అలేఖ్య, పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర వరకు ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవీవీ కాలనీ, పయనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వట్టి నాగులపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో జిఎంఆర్ ఖానాపూర్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల నుండి 9:30 వరకు ఖానాపూర్, ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు, ఇబ్రహీం బాగ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల ఉస్మాన్సాగర్ విద్యుత్ లీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు నుండి మూడున్నర గంటల వరకు రాందేవ్ గూడ, ఇబ్రహీం బాగ్, నార్సింగి రోడ్డు, తారామతి బారాదారి ప్రధాన రహదారి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు.

### శివరాంపల్లి లో...

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు సులేమాన్ నగర్, చింతల్ మెట్, పహడి ప్రాంతం లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

### ఇబ్రహీం బాగ్ లో...

మణికొండ విద్యుత్ సేడు పరిధిలో శనివారం ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు కేపిఆర్ కాలనీ, మణికొండ గార్డెన్, సుందర్ గార్డెన్, ఆంధ్ర బ్యాంక్ ప్రాంతం, పోచమ్మ కాలనీ, 9 బార్ ప్రాంతం, లాంకో ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 3 నుండి 13 వరకు, లక్ష్మీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు లక్ష్మీ నగర్, సత్యమ్మ గార్డెన్, మర్రి చెట్టు సర్కిల్, ఫ్రెండ్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు భాగ్యలక్ష్మి కాలనీ, హుడా కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, తులిప్ గార్డెన్, లాలమ్మ గార్డెన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు సెక్రటేరియట్ కాలనీ, లాలమ్మ గార్డెన్, బతుకమ్మ పార్క్, న్యూ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22 , 25, విలేజ్ పాయింట్స్, సెక్రటేరియట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అల్కాపూర్ సెక్టర్ 2%ఝ%, బి, సి, డి, సెకరెటరీ కాలనీ, ఆదిత్య ఫోర్టు విల్లాస్, క్రిన్స్ విల్లాస్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి నాలుగు గంటల వరకు క్రిన్స్ విల్లాస్, నెమలి నగర్, పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు నుండి నాలుగున్నర వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 1, 2, సెక్టార్ 2 ఏ బి సి, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, శివాలయం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇబ్రహీంబాద్ విద్యుత్తు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

### హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ



మరమ్మత్రా నిమిత్తం ఉదయం 9 గంటల నుండి 9:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. గంధం గూడ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలను శివ సాయి నగర్ ఫేస్ -1,2, బైరాగి గూడ, శివపురి, సంజయ్ గాంధీనగర్, సంఘం సిటీ, భవాని నగర్ కాలనీ, ఇండస్ వ్యాలీ, స్నేహిత హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 నుండి 10:30 వరకు స్నేహిత హిల్స్, ఇండియన్ స్కూల్, రాయలోక్, బ్రాడ్ వే హెూటల్, హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడున్నర వరకు వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశస్తునగర్, రాధా రియాలిటీ ఫేస్-2, తిరుమల గార్డెన్, పావని హార్మోని విల్లాస్, బచ్చన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి, మధ్యాహ్నం మూడు నుండి సాయంత్రం 5 గంటల వరకు వింటేజ్ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన వింటే కాంప్లెక్స్, అడ్జెంట్ విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరానంతరం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

### గగన్ పహాడ్ లో...

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు పహల్ ఫుడ్ కంపెనీ, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు శివాజీ నగర్ పారిశ్రామిక వాడ, శివశక్తి ఫీడర్ పరిధిలో 10 గంటలనుండి 11 గంటల వరకు ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీ పారిశ్రామిక ప్రాంతం లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఏ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## తట్టిఖాన సెక్షన్ ఆఫీస్ తనిఖీ చేసిన ఈడీ

హైదరాబాద్, మే,9(ప్రభాత ఉదయం) జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-6 తట్టిఖాన సెక్షన్ ఆఫీస్ ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ తనిఖీల చేశారు. డివిజన్ పరిధిలో ట్యాంకర్ డిమాండ్ అధికంగా ఉన్న.. తట్టిఖాన సెక్షన్ ఆయన సందర్శించారు. ట్యాంకర్ బుకింగ్ స్టేటస్, రోజుకి ఎన్ని ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి?, ఎన్ని డెలివరీ చేస్తున్నారు? తదితర వివరాలు తనిఖీ చేశారు. అనంతరం ఎంసీసీ ఫిర్యాదుల పరిస్కారం తదితర అంశాలపై ఆరా తీశారు.



పి రామక్రిష్ణ రెడ్డి ఇంటి వద్ద ఏపీ పోలీసులు

## వైఎస్ జగన్మోహన్ రెడ్డి వద్ద ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు నోటీసులు

బుద్వేల్, మే 9(బుద్వేల్): రాజేంద్రనగర్ సర్కిల్ సన్ రైస్ వ్యాలీ గేటెడ్ కమ్యూనిటీ లో నివాసం ఉండే ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఓఎస్డి అడిషనల్ సెక్రటరీ గా పనిచేసిన పి.క్రిష్ణమోహన్ రెడ్డి ఇంటికి శుక్రవారం మధ్యాహ్నం ఏపీ పోలీసులు వచ్చారు. ఆం ధ్రప్రదేశ్ లో జరిగిన లిక్కర్ స్కామ్ కు సంబంధించి విచారణ కు హాజరు కావాలని నోటీసులు అందజేయడానికి వారు వచ్చినట్లు తెలిసింది. అయితే ఆ సమయంలో పి.క్రిష్ణమోహన్ రెడ్డి లేక పోవడంతో ఆయన కుమారుడు రోహిత్ రెడ్డి కి నోటీసులు అందజేశారు. ఈ నెల 11వ తేదీన విజయవాడలోని సిట్ కార్యాలయానికి హాజరుకావాలని నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది.

## లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

5వ తేదీ నుంచి 17వరకు మీ సేవా కేంద్రాల్లో స్వీకరణ

ఇంటర్ లో గణితం నుంచి బీటెక్ సివిల్ వరకు అర్హత

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 9(ప్రభాత ఉదయం) భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి (భూ హక్కుల రికార్డు) చట్టం-2025 ను ఏప్రిల్ 14న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. రెవెన్యూ పరిపాలనకు, సర్వే , ల్యాండ్ రికార్డ్స్ విభాగం సహాయంగా, రాష్ట్రంలోని దాదాపు 5 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని యోచిస్తోందని, లైసెన్సుడు సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) దరఖాస్తులను ఆహ్వానించిందని, ఈ నెల 5వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని మీసేవా కేంద్రాల్లో రూ.100 చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మీసేవా కేంద్రాల్లోనే ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్ లో గణితంతో 60% మార్కులు సాధించిన వారు, ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైనఅభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో ఈనెల 26 తేదీ నుండి జూలై 26 వరకు 50 పని దినాల్లో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ శిక్షణ కోసం ఓసీ అభ్యర్థులు రూ.10 వేలు, బీసీ అభ్యర్థులు రూ.5 వేలు, ఎస్సీ,ఎస్టీ అభ్య ర్థులు రూ.2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.



## రైతులకు ఇబ్బంది రానీయొద్దు

కేటిదొడ్డి తహసీల్దార్ హరికృష్ణ

గద్వాల ప్రతినిధి, మే 9(ప్రభాత ఉదయం)ధాన్యం కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు రానీయొద్దని కేటిదొడ్డి తహసీల్దార్ హరికృష్ణ అన్నారు. వెంకటాపురం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ అకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో వచ్చిన వడ్లు, తేమ శాతం, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కర్ణాటక నుంచి వస్తున్న వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్ వెంటా ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఆశోక్, సెంటర్ నిర్వాహకులు ఉన్నారు.

# భారత వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళులు

ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన సంఘాల నేతల క్యాండిల్ ప్రదర్శన

ఉగ్రవాద చర్యలను ఖండించిన గిరిజన సంఘాల నేతలు




ఎల్బీనగర్,మే9(ప్రభాత ఉదయం) భారతదేశ సరిహద్దు ప్రాంతంలో పాకిస్తాన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు...తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ ప్రచండ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్ పతి నాయక్ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మూడావత్ గోపి నాయక్ , గిరిజన సంస్కృతి చీఫ్ ఎడిటర్ రమావత్ ధర్మానాయక్ , బంజారా బావోజిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జటావత్ లక్ష్మణ్ మహారాజ్ , గిరిజన సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు కొర్ర సునీల్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...పాకిస్తాన్ ప్రభుత్వం భారతదేశం పట్ల అక్కసుతో కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ పాకిస్తాన్ యుద్ధానికి కాలు దువ్వుతుందని అందులో భాగంగానే సరిహద్దు ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న భారత ఆర్మీపై కాల్పులకు దిగడంతో హెూరాహెూరీ జరిగిన పోరాటంలో విరోచితంగా పోరాడిన వీరజవాన్ మురళినాయక్ ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందడం జరిగిందని వారికి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు యావత్ ప్రజల తరఫున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ వారికి ఎల్బీనగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ ప్రదర్శన నిర్వహించి ఘన నివాళులు అర్పించారు... పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు... పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పాక్ ఉగ్రవాద సంస్థల్ని పెంచి పోషించడం మరియు యుద్ధానికి కాలు దువ్వడం సరియైన పద్ధతి కాదని ఇప్పటికైనా తన బుద్ధి మారాలని లేకపోతే దేశ ప్రజలు పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పక తప్పదని అన్నారు.. పాకిస్తాన్ చర్యలను ప్రపంచ దేశాలు నిశితంగా పరిశీలిస్తున్నాయని ప్రపంచం మొత్తం భారత ఆర్మీకి మద్దతుగా ఉందని ఇప్పటికైనా పాకిస్తాన్ తన వైఖరి మార్చుకోవాలని ఇలాగే వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి





ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, మే 9(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో ఇందిరమ్మ నమూనా ఇంటి భవనాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని అన్నారు.నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల్లో 5 లక్షల రూపాయల నమూనా ఇందిరమ్మ ఇంటిని నిర్మిస్తున్నామని, వాటిని చూసి 5 లక్షల బడ్జెట్ లో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక కోసం ఆందోళన చెందవద్దని, తహసీల్దార్ అనుమతితో ఉచితంగా ఇసుక పొందవచ్చని వివరించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే సమయంలో పంచాయతీ సెక్రటరీ ఫొటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేస్తారని కావున ఇళ్లు కట్టుకునే వారు స్థానిక నాయకులకు, పంచాయతీ సెక్రటరీకి సమాచారం ఇచ్చి ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. నిర్మాణం ప్రారంభించిన తర్వాత దశలవారీగా నగదు అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రవేత్తల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 9(ప్రభాత ఉదయం) వ్యవసాయరంగంలో శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందాలని పాలెం వ్యవసాయ యూనివర్సిటి డాక్టర్ డాక్టర్ కే.శ్రీధర్, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి సక్రియా నాయక్ అన్నారు. పంటల సాగులో అవలంభించాల్సిన విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట శాస్త్ర వేత్తలుకార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేటిదొడ్డి మండలం కుచినెర్ల రైతు వేదికలో పాలెం వ్యవసాయ ప్రాంతీయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సాగులో మెళకువలు, విత్తనోత్పత్తి, సస్యరక్షణ చర్యలు, నీటి యాజమాన్యం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి సక్రియా నాయక్ మాట్లాడుతూ... రైతులు శాస్త్రవేత్తల సూచించిన అంశాలను పాటిస్తే మంచి పంట దిగుబడులు పొందవచ్చని తెలిపారు. పాలెం శాస్త్రవేత్త డాక్టర్ కె.శ్రీధర్ వర్షాధార వ్యవసాయంలో నీటిని సంరక్షించే చర్యల గురించి, పంట మార్పిడితో కలిగే ప్రయోజనాలు, చెట్ల పెంపకం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ జి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా వాడకాన్ని సరైన మోతాదులో వాడాలని రసాయనాలకు తగు మోతాదులో వినియోగించుకోవాలని సూచించారు. రైతులు కొన్న విత్తనం, పురుగు, తెగుళ్ల, కలుపు మందుల రసీదులు భద్రపరుచుకోవాలని ఏమైనా సమస్య వచ్చినప్పుడు ఉపయోగపడతాయని తెలిపారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ ఎ.చంద్రశేఖర్ ఆయిల్ ఫామ్ తోటల సాగు, యాజమాన్య పద్ధతులు మెళుకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాజిద్ రహమాన్, మాజీ వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, ఏఈవోలు కిరణ్ కుమార్ రెడ్డి, ప్రియాంక, మమత, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## నాలుగు గంటల్లో మరమ్మతులు పూర్తి

హైదరాబాద్, మే 9 (ప్రభాత ఉదయం) హైద్రాబాద్ నగరానికి మంచినీరు సరఫరా చేస్తున్న సింగూర్ ఫేజ్ 3 పెద్దాపూర్ వద్ద వర్టికల్ వెల్డింగ్ పగుళ్ల కారణంగా1600%ఎఎ% డయా ఎంఎస్ పైప్ లైన్ భారీ లీకేజీ సంభవించింది.వెంటనే స్పందించిన జలమండలి అధికారులు సాయంత్రం 5 గంటలకు ఎమర్జెన్సీ షట్ డౌన్ చేపట్టి రాత్రి 9గంటలకు మరమ్మతులు పూర్తి చేశారు. అనంతరం నీటి సరఫరా పునరుద్ధరించారు.



## శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్‌గా హేమంత్ భోరడే

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, మే9 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ హేమంత్ భోరడే ను మర్యాద పూర్వకంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీసీ రోడ్లు, నాలా అభివృద్ధి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తి అభివృద్ధికి కృషి చేస్తామని, తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.

## ఓ వైపు పెళ్లి వేడుకలు.... మరో వైపు గడ్డివాములు దగ్ధం



గద్వాల జిల్లా ప్రతినిధి, మే 9(ప్రభాత ఉదయం)ఆ కుటుంబం అంతా పెళ్లి వేడుకల్లో ఆనందోత్సవాలతో మునిగి తేలారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం కావడంతో ఆ కుటుంబం అంతా విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటన శుక్రవారం ధరూర్ మండల పరిధిలోని పార్చర్ల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సింధనూరు గుండన్న మనవడు నరేష్ వివాహ వేడుకల్లు శుక్రవారం గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయం నిర్వహించారు. వివాహ వేడుకల అనంతరం బంధు మిత్రులతో కలిసి బ్యాండ్ భజంత్రీల మధ్య కొత్త జంటను ఇంటికి చేర్చారు. కొద్ది సేపటికే సిందనూరు శాంతన్న, రంగస్వామి, ఆంజనేయులు, పాంటన్న, లిట్టి ఆంజనేయులు, గుండన్న లు పాడి పశువులు మేత కోసం గ్రామ శివారులో గల తమ వ్యవసాయ పొలంలో గడ్డివాములు ప్రమాదవశాత్తు నిప్పంటుకున్నాయి. విషయం తెలుసుకున్న స్థానికులు నీటితో మంటలను ఆర్పివేసేందుకు ప్రయత్నం చేసిన ఫలితం లేదు. గద్వాల అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రూ.4లక్షల విలువైన పశుగ్రాసం దగ్ధం కాగ ఒక ఆవు, ఒక గేదె మంటల్లో చిక్కుకుని పాక్షికంగా కాలిపోయాయని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితులు కోరారు. ప్రమాదవశాత్తు జరిగిందా... లేక గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారా అనే కోణంలో ధరూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608